Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 287
పేజీలు : 3
ఆదివారం 17.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# "ఎల్‌నినో ఎఫెక్ట్?"

## వర్షపాతంపై ప్రభావం

- మే నుంచి 2027 జనవరి వరకు

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో :** తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని భారత జాతీయ సముద్ర సమాచార సేవల సంస్థ ఇన్‌కాయిస్ ఇటీవలే ప్రకటించింది. ఇది భారతదేశ రుతుపవన వర్షపాతంపై ప్రభావం చూపించే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. ప్రత్యేకంగా రూపొందించిన బేయేసియన్ కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్ అనే డీప్ లెర్నింగ్ మోడల్ ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలను విశ్లేషించి అంచనాలను రూపొందించినట్లు ఇన్‌కాయిస్ తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు ఎల్‌నినో అంటే ఏమిటి? అది ఎందుకు ఏర్పడుతుంది దాని వల్ల రాబోయే వర్షాకాలంపై ఏ మేరకు ప్రభావం ఉంటుంది? అనే అంశాలపై ఇన్‌కాయిస్ శాస్త్రవేత్త డాక్టర్ బొర్రా శివయ్య మాటల్లో తెలుసుకుందాం.గడచిన మూడు నెలలుగా సముద్ర ఉష్ణోగ్రతలను అంచనా వేసి రాబోయే 12 నెలల్లో వచ్చేందుకు అవకాశం ఉన్న వాతావరణ మార్పులను లెక్కించినట్లు ఇన్‌కాయిస్ శాస్త్రవేత్త డాక్టర్ బొర్రా శివయ్య తెలిపారు. ఎల్‌నినో వల్ల రాబోయే నైరుతి రుతుపవనాల మీద కొంత మేరకు ప్రభావం చూపేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఎల్‌నినో ఏర్పడడానికి చాలా కారణాలే ఉన్నా వాతావరణ మార్పులు మాత్రం ప్రధాన కారణం అని ఆయన తెలిపారు. ఈ అంశాలకు సంబంధించి డాక్టర్ బొర్రా శివయ్య ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకుందాం.






### ఎల్‌నినో అంటే ఏంటి

పసిఫిక్ మహా సముద్రం, దానిపైన వాతావరణానికి మధ్య పరస్పరంగా జరిగే చర్యను ఎన్‌సో అంటారు. అంటే ఎల్?నినో సదరన్? ఆసిలేషన్. ఎల్‌నినో అనేది సముద్రానికి సంబంధించిన ప్రక్రియ. సదరన్ ఆసిలేషన్ అనేది వాతావరణంపై జరిగే ప్రక్రియ. పసిఫిక్ మహాసముద్రంలో భూమధ్యరేఖకు సమీపంలో ఉన్నటువంటి మధ్య, తూర్పు ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవడాన్ని ఎల్?నినో ప్రక్రియ అంటారు. అదే విధంగా ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవడాన్ని లానినో అంటారు.

### ఎల్‌నినో వర్షాలపై ప్రభావం


ఎల్?నినో ప్రభావం వల్ల అల్ప పీడనం బలహీనపడుతుంది. వేడినీరు ఎక్కువై అల్ప పీడనం తక్కువైపోతుంది. దీంతో భారతదేశానికి అవసరమైన వర్షాలు తెచ్చే నైరుతి రుతుపవనాల గమనం తగ్గుతుంది. అల్పపీడనం తగినంత బలంగా లేకపోవడం వల్ల అవసరమైన సగటు వర్షపాతం తగ్గిపోతుంది. కరువు, తీవ్రతరమైన ఎండలు అధికంగా నమోదవుతాయి.

### ఇన్‌కాయిస్ ఇచ్చే సూచనలు ఏంటి

అందరు పర్యావరణ అనుకూల పనులు చేయడం ద్వారా శీతోష్ణస్థితి సాధారణంగా ఉండేలా చేయవచ్చు. అవేంటంటే, కార్బన్ వినియోగాన్ని తగ్గించాలి. అవసరమైతేనే వాహనాలు వినియోగించాలి. ప్లాస్టిక్?ను తక్కువగా వాడడం. చెట్లని నరకడాన్ని ఆపేసి, పెంచడం చేయాలి. నేలను కాంక్రీట్? చేయకుండా సారవంతంగా ఉంచడం ద్వారా భూగర్భ జలాలు నేలలో ఇంకుతాయి. తద్వారా భూగర్భ జలాల నీటిశాతం అనేది పెరుగుతుంది. సగటు వ్యక్తి తన జీవన విధానంలో పర్యవరణానికి రక్షణ కల్పించేలా పనులు చేస్తే దీర్ఘకాలికంగా అవసరమైన మార్పునకు దోహదపడవచ్చు.

# ఎపిక్ ఫ్యూరీ 2.0

- ఇరాన్‌పై భారీ దాడులకు ట్రంప్ ప్లాన్!



**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో :**

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ భేరీలు మోగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒక వేళ శాంతి చర్చలు ఫలించకపోతే, ఇరాన్?పై మళ్లీ భారీ స్థాయిలో వైమానిక దాడులు చేసేందుకు అమెరికా సైన్యాధికారులు ప్రణాళికలు వేస్తున్నారని న్యూయార్క్? టైమ్స్ పత్రిక సంచలన కథనం ప్రచురించింది.అమెరికా, ఇజ్రాయెల్ కూటమి ఫిబ్రవరిలో ఇరాన్?పై దాడులు చేశాయి. దీనితో ఇరాన్ కూడా ప్రతిదాడులకు పూనుకుంది. ఫలితంగా పశ్చిమాసియా మొత్తం రాజకీయ ఉద్రిక్తతలు కమ్ముకున్నాయి. చివరికి పాకిస్థాన్ చొరవతో ఇరుదేశాల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ జరిగింది. అయితే శాంతి చర్చలు ఏమాత్రం ముందుకు సాగడంలేదు. మరోవైపు కాల్పుల విరమణ గడువు త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇరాన్? అణుసామర్థ్యాలను మట్టుబెట్టేందుకు అమెరికా సరికొత్త వ్యూహాలతో సిద్ధమవుతున్నట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

### భారీ దాడులకు సిద్ధమవుతున్న పెంటగాన్?!

కాగా, అమెరికా రక్షణశాఖ (పెంటగాన్?) ఇరాన్?తో చేసే యుద్ధంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. గత నెలలో ఆగిపోయిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ఇప్పుడు ఎపిక్ ఫ్యూరీ 2.0 పేరుతో మళ్లీ చేపట్టాలని ఉవ్విళ్లూరుతోంది. పశ్చిమాసియా ప్రాంతానికి చెందిన ఇద్దరు అధికారులు చెప్పినదాని ప్రకారం, 'అమెరికా, ఇజ్రాయెల్? సైన్యాలు కలిగి ఒక పెద్ద యుద్ధ విన్యాసం చేస్తున్నాయి. బహుశా వచ్చేవారంలోనే ఇరాన్?పై దాడులు జరిగే అవకాశం ఉంది." అయితే ఈసారి కేవలం గగనతల దాడులకే పరిమితం కాకుండా, నేరుగా ఇరాన్? గడ్డపైకి తమ ప్రత్యేక సైనిక బలగాలను మోహరించాలని అమెరికా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా తాము దేనికైనా సిద్ధమేనని అంటోంది. ఇలాంటి పరిస్థితిలో మరోసారి యుద్ధమే మొదలైతే, పశ్చిమాసియాలో తీవ్ర వినాశనం జరిగే అవకాశం ఉంది.

### చైనా పర్యటన తర్వాత

ట్రంప్ తాజాగా చైనాలో పర్యటించి, తిరిగి అమెరికా వచ్చారు. అయితే చైనా పర్యటనలో సందర్భంగా ఆయన, జిన్‌పింగ్ హర్మూజ్ జలసంధి విషయంలో ఓ అంగీకారానికి వచ్చారు. అలాగే ఇరాన్ వద్ద అణు సామర్థ్యం ఉండకూడదనే ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే చైనా నుంచి విమానంలో తిరిగి వస్తున్న సమయంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్? పంపిన తాజా శాంతి ప్రతిపాదనలను తాను తిరస్కరించినట్లు చెప్పారు. "నాకు ఆ ప్రతిపాదనలోని మొదటి లైనే నచ్చలేదు. అందుకే దాన్ని పక్కన పెట్టేశాను" అని అన్నారు. వాస్తవానికి చైనా అధ్యక్షుడు షీ జిన్?పింగ్?తో ట్రంప్ మాట్లాడిన తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎందుకంటే, చైనాకు ఇరాన్? ఒక ముఖ్యమైన వ్యాపార భాగస్వామిగా ఉంది. అలాగే హర్మూజ్? జలసంధి ద్వారానే చైనాకు చమురు సరఫరా అవుతోంది. ఇది అమెరికాకు కంటగింపుగా ఉంది. అయితే ఇరాన్ విషయంలో తాను చైనాపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని ట్రంప్ చెప్పడం గమనార్హం.

### చైనాను చూసి భయపడుతున్నారా?

మరోవైపు, తైవాన్‌ను రక్షించడం అనేది అమెరికాకు తీవ్రమైన సమస్య అని ట్రంప్ వ్యాఖ్యానించారు. చైనా సైనిక బలం అపారమని, స్వాతంత్ర్యం కోసం ప్రయత్నించి ప్రమాదం కొని తెచ్చుకోవద్దని తైవాన్‌కు సూచించారు. బీజింగ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఓ ప్రముఖ న్యూస్ ఛానల్?కు ఇంటర్వ్యూ ఇచ్చిన ట్రంప్, చైనా చాలా శక్తిమంతమైన దేశమని, తైవాన్ చిన్న ద్వీపం మాత్రమేనని చెప్పారు. యుద్ధం వస్తే చైనాకు తైవాన్ 59 మైళ్ల దూరం మాత్రమే ఉందని, కానీ అమెరికా 9,500 మైళ్ల దూరంలో ఉందన్నారు. అంతదూరం ప్రయాణించి చైనాతో యుద్ధం చేయాలని తాను కోరుకోవడం లేదన్నారు. అయితే అమెరికా అధ్యక్షుడిగా తాను ఉన్నంతకాలం తైవాన్‌పై చైనా దాడి చేస్తుందని అనుకోవట్లేదని ట్రంప్ అన్నారు. ఏది ఏమైనా తైవాన్? విషయంలో అమెరికా తలదూర్చితే, చైనా ప్రత్యక్ష యుద్ధానికి దిగుతుందని జిన్?పింగ్ హెచ్చరించారు. ఇదే జరిగితే ఇప్పటికే ఇరాన్?తో పోరాడుతున్న అమెరికాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. అందుకే ట్రంప్? తైవాన్? విషయంలో చేతులెత్తేసినట్లు కనిపిస్తోంది.

# మూడో బిడ్డకు రూ.30 వేలు

### నాలుగో బిడ్డ పుడితే రూ.40 వేలు: సీఎం చంద్రబాబు

**టి మీడియా, మే 16, అమరావతి బ్యూరో:**

స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈరోజు నుంచే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లో నాలుగు రోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ఉంటుందని వెల్లడించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో నెలరోజులపాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ఉంటుందన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో భాగంగా ప్రతిరోజు క్లీన్‌డ్రైవ్‌లు చేయాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ఆయన ప్రకటించారు.

స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి

"స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి, అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి, తద్వారా సమాజం మారుతుంది. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుంది. తలసరి ఆదాయం పెంచాలనేది నా ప్రధాన లక్ష్యం.రాష్ట్రం మొత్తం పరిశుభ్రంగా ఉండాలి. స్వచ్ఛాంధ్రతో ప్రారంభిస్తున్నాం, స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాం. నేను ఎక్కడ ఉన్నా, నా మదిలో ఉండేది పేదల సేవలో కార్యక్రమం ఉంటుంది. పింఛన్లు నేరుగా ఇచ్చిన ఆనందం నా జీవితంలో మరచిపోలేనిది. అర్హులైన వారికి గౌరవంగా



అందుతుందా? లేద అని పరిశీలిస్తుంటా. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తనే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను మనం నిషేధించాలి. కుప్పం మండలానికి మూడో బహుమతి రావడానికి చాలా కృషి చేశారు. నా ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితాలు రావడం సంతోషంగా ఉంది" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఆర్థిక అసమానతలు తగ్గించాలి

"సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. ప్రతిఒక్క ఆఫీస్‌పై సోలార్ ప్లేట్స్ పెట్టుకోవాలి. పేదలకు సేవ చేయాలనే ఆశయం ఉన్నవారిని ప్రోత్సహించాలి. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. రాష్ట్రంలో 31.33శాతం అటవీ సంపద ఉంది. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే తల్లికి వందనం మొత్తాన్ని పెంచుతాం. గతంలో గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూతగాదాలు లేకుండా చేసే బాధ్యత, కూటమి ప్రభుత్వానిది" అని చంద్రబాబు స్పష్టం చేశారు. 23 నెలల్లో రాష్ట్రానికి 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం, పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నారు. ఎంత చేసినా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి కాలేకపోతుంది, ఉత్తరాంధ్రకు అనేక ప్రాజెక్టులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు.

# పెట్రోల్ ఎగుమతులపై రూ.3 చొప్పున

- విండ్ ఫాల్ టాక్స్ విధించిన కేంద్రం
- డీజిల్, ఏటీఎఫ్‌లపై ఉన్న సుంకాలను తగ్గింపు

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో:**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ఎగుమతులపై లీటరుకు రూ.3 విండ్‌ఫాల్ గెయిన్స్ ట్యాక్స్‌ను విధించింది. అదే సమయంలో డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)పై ఉన్న సుంకాలను తగ్గించింది. ఈ మార్పులు శనివారం (మే 16) నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శుక్రవారం రాత్రి ప్రకటించింది. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైన తర్వాత పెట్రోల్‌పై రూ.3 రూపాయల ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధించడం ఇదే మొదటిసారి.

### డీజిల్, ఏటీఎఫ్‌పై తగ్గిన సుంకాలు

ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, డీజిల్ ఎగుమతులపై విధిస్తున్న సుంకాన్ని లీటరుకు రూ.23 నుంచి రూ.16.5కు తగ్గించారు. అలాగే ఏటీఎఫ్‌పై ఉన్న సుంకాన్ని లీటరుకు రూ.33 నుంచి రూ.16కు తగ్గించారు. ఇక పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్? ఉండదని స్పష్టం చేసింది. దేశీయ వినియోగానికి విడుదల చేసే పెట్రోల్, డీజిల్‌పై ప్రస్తుతం అమల్లో ఉన్న ఎక్సైజ్ సుంకాల్లో ఎలాంటి మార్పు లేదని తెలిపింది.

### పెట్రోల్‌పై తొలిసారి ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం

పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా పెట్రోల్‌పై లీటరుకు రూ.3 ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం (ఎస్ఏఈడీ) విధించినట్లు కేంద్రం వెల్లడించింది. మార్చి 26న కేంద్ర ప్రభుత్వం డీజిల్‌పై లీటరుకు రూ.21.50, ఏటీఎఫ్‌పై రూ.29.5 ఎగుమతి సుంకం విధించింది. ఏప్రిల్ 11 సమీక్షలో ఈ సుంకాలను వరుసగా రూ.55.5, రూ.42కు పెంచింది. తర్వాత ఏప్రిల్ 30 సమీక్షలో వాటిని మళ్లీ తగ్గిస్తూ డీజిల్‌పై రూ.23, ఏటీఎఫ్‌పై రూ.33గా నిర్ణయించింది.




### దేశీయ లభ్యత పెంచేందుకే నిర్ణయం

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో దేశీయంగా ఇంధన లభ్యతను పెంచేందుకే ఈ విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను విధించినట్లు కేంద్రం తెలిపింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ఎగుమతిదారులు అధిక లాభాలు పొందకుండా నియంత్రించడం కూడా ఈ నిర్ణయ లక్ష్యమని పేర్కొంది.

### ప్రారంభంలో ఎగుమతుల జోరు

2026-27 ఆర్థిక సంవత్సర ప్రారంభంలో భారత వస్తు ఎగుమతులు బలంగా నమోదయ్యాయి. ఏప్రిల్‌లో ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 14 శాతం పెరిగి 43.6 బిలియన్ డాలర్లకు చేరాయి. చమురు ఎగుమతులు 35 శాతం పెరగడం, చమురుయేతర ఎగుమతులు 9 శాతం వృద్ధి చెందడం ఇందుకు కారణమని నివేదిక తెలిపింది. చమురు ఎగుమతులు 9.6 బిలియన్ డాలర్లకు చేరి రెండేళ్లలో అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి. మార్చితో పోలిస్తే ఇవి 85 శాతం పెరిగాయి. చమురుయేతర ఎగుమతులు 34 బిలియన్ డాలర్లుగా నమోదై నెలవారీగా స్థిరంగా ఉన్నప్పటికీ, వార్షికంగా 9 శాతం వృద్ధి చెందాయి.

# జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

3లో..

# సామాన్యుడిపై మరో భారం

### టోకు ధరల ద్రవ్యోల్బణం మరింత పెరిగే ఛాన్స్?!?

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో:**



'టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ద్రవ్యోల్బణం'పై ఆందోళనకర అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా - ఇరాన్ సైనిక ఘర్షణతో చమురు, లోహాల ధరలు పెరుగుతున్నందున రానున్న నెలల్లో భారత్‌లో డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం మరింత పెరగొచ్చని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక పరిశోధనా విభాగం అంచనా వేసింది. వీలైనంత త్వరగా అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరకపోతే, మనదేశంలో ఇంధన ద్రవ్యోల్బణం అధిక స్థాయిలకు చేరుకునే ముప్పు ఉందని ఈ పరిశోధనా నివేదిక హెచ్చరించింది.ప్రస్తుతానికి కొంతమేర ఊరటనిచ్చే రేంజులోనే ఆహార ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ, ఒకవేళ రుతుపవనాల పురోగతి సరిగ్గా లేకుంటే అది కొద్దిగా పెరగొచ్చని తెలిపింది.

### టోకు ధరల ద్రవ్యోల్బణం

3.9 శాతం నుంచి 8.3 శాతానికి బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక పరిశోధనా విభాగం విడుదల చేసిన అధ్యయన నివేదికలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దీని ప్రకారం, టోకు ధరల ద్రవ్యోల్బణం 2026 ఏప్రిల్‌లో వేగంగా 8.3 శాతానికి పెరిగింది. ఇది 43 నెలల గరిష్ఠ స్థాయి. ఓ వైపు ఆహార ద్రవ్యోల్బణం కంట్రోల్‌లోనే ఉన్నప్పటికీ, మరోవైపు కేవలం ఇంధనం, తయారీరంగ వస్తువుల ధరలు పెరిగిన ఎఫెక్ట్‌తో టోకు ధరల ద్రవ్యోల్బణం ఇంతగా పెరిగిపోయింది. టోకు ధరల ద్రవ్యోల్బణం 2026 మార్చిలో 3.9 శాతం, 2025 ఏప్రిల్‌లో 0.9 శాతం మాత్రమే ఉంది.

### 42 నెలల గరిష్ఠ స్థాయికి ఇంధన ద్రవ్యోల్బణం

ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం 2026 ఏప్రిల్ నాటికి 42 నెలల గరిష్ఠ స్థాయి అయిన 24.7 శాతానికి ఎగబాకింది. సరిగ్గా ఏడాది క్రితం (2025 ఏప్రిల్‌లో) ఇది 3.8 శాతంగానే ఉంది. ఇక 2026 మార్చిలో ఇంధన, విద్యుత్ ద్రవ్యోల్బణం 1.1 శాతమే. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ - వంటగ్యాస్, కిరోసిన్, విమాన ఇంధనం, లూబ్రికెంట్స్, ఫర్నేస్ ఆయిల్స్ అనేవి మినరల్ ఆయిల్స్. మినరల్ ఆయిల్ సూచీ అనేది టోకు ధరల సూచీలోని ఒక భాగం. 2025 ఏప్రిల్‌లో మినరల్ ఆయిల్ సూచీ 5.6 శాతం తగ్గింది. కానీ ఈ ఏడాది ఏప్రిల్‌లో అది 39.5 శాతం పెరిగింది.

# చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి

### దాయాది దేశానికి భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో :**



పొరుగు దేశం పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించి భారత్‌పై ప్రయోగిస్తే చరిత్రలో ఉంటారో లేదో పాక్ డిసైడ్ చేసుకోవాలని అన్నారు. దిల్లీలోని మాకెన్ షా సెంటర్‌లో 'యూనిఫామ్ అన్‌వీల్డ్' నిర్వహించిన ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాల్గొన్నారు. గతేడాది ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు మళ్లీ తలెత్తితే భారత సైన్యం ఎలా స్పందిస్తుందని ఆయనను ప్రశ్నించగా ధీటుగా బదులిచ్చారు.

### ఆపరేషన్ సిందూర్ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న వేళ వ్యాఖ్యలు

పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఇటీవలే ఏడాది పూర్తైంది. ఆపరేషన్ సిందూర్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకున్న కొద్ది రోజుల తర్వాత సేనా సంవాద్ కార్యక్రమంలో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తే ఊరుకోబోమని పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్ని ఇచ్చారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశ వైఖరిని పునరుద్ఘాటించారు.

### 'అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ సిందూర్'

అయితే గతంలోనూ ఆపరేషన్ సిందూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. ఆపరేషన్ సిందూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని కొనియాడారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలు చేశామని చెప్పారు. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో భారత త్రివిధ దళాలు అత్యంత సమర్థవంతంగా పనిచేశాయని గుర్తు చేసుకున్నారు.



# దేశంలో పెరిగిన నిరుద్యోగిత రేటు

- ఆరు నెలల గరిష్ఠ స్థాయి

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో :**

దేశంలో నిరుద్యోగిత రేటు పెరిగింది. 2026 ఏప్రిల్?లో 5.2 శాతానికి చేరింది. ఇది ఆరు నెలల గరిష్ఠసాయి అని ప్రభుత్వం పేర్కొంది. మార్చిలో ఇది 5.1 శాతంగా ఉండగా, తాజాగా స్వల్పంగా పెరిగినట్లు తెలిపింది. అయితే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మాత్రం 10 నెలల కనిష్ఠానికి తగ్గినట్లు చెప్పింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నెలవారీ బులెటిన్‌లో పేర్కొంది.

### గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుద్యోగిత పెరుగుదల

దేశవ్యాప్తంగా నిరుద్యోగిత పెరగడానికి ప్రధాన కారణం గ్రామీణ భారతదేశమేనని నివేదిక తెలిపింది. గ్రామీణ

మిగతా 3లో..

# పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరథ్

- భగీరథ్‌ను నేనే అప్పగించా- బండి సంజయ్



**టి మీడియా, మే 16, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ పోలీసుల ఎదుట బండి భగీరథ్ లొంగిపోయారు. లైంగిక వేధింపు కేసులో భగీరథ్ నిందితుడిగా ఉన్నారు. పేట్ బషీర్ బాగ్ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. ఈ కేసులో భగీరథ్ కోసం పోలీసులు నాలుగు బృందాలు ఏర్పాటు చేసి ముమ్మర గాలింపు చేపడుతుండగా, భగీరథ్ పోలీసుల ముందు లొంగిపోయాడు.కేసు నమోదైన తర్వాత పోలీసులు కరీంనగర్, ఢిల్లీ, హైదరాబాద్‌లో బండి భగీరథ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అంతేకాకుండా ఈ క్రమంలో బంజారాహిల్స్‌లోని బండి సంజయ్ ఇంట్లోనూ తనిఖీలు నిర్వహించారు. భగీరథ్‌తో నిరంతరం టచ్‌లో ఉన్నవారి వివరాలను సేకరించారు. అయితే తాజాగా న్యాయవాదుల సమక్షంలో భగీరథ్ లొంగిపోయారు.

### భగీరథ్‌ను నేనే అప్పగించా- బండి సంజయ్

అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. చట్టంపై గౌరవంతో మా అబ్బాయిని పోలీసులకు అప్పగించామన్నారు. లాయర్ల సమక్షంలోనే పోలీసులకు అప్పగించినట్లు బండి సంజయ్ తెలిపారు. ఆధారాలు చూపేందుకు అప్పగింతలో జాప్యం జరిగిందని, ఏ తప్పూ చేయలేదని భగీరథ్ అంటున్నాడని అన్నారు. నాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు.

# క్లెయిమ్ వేళ ఇబ్బందులు రావొద్దంటే

- **"పాలసీ" తీసుకునేటప్పుడు ఈ జాగ్రత్తలు తప్పనిసరి!**

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో:**
"లైఫ్ ఇన్సూరెన్స్" అనేది పాలసీదారుడు, బీమా సంస్థకు మధ్య కుదిరే ఒక ఒప్పందం లాంటిది. పాలసీదారుడు మరణించిన సందర్భంలో పాలసీ విలువ మేరకు పరిహారం ఇస్తామని చెబుతూ పాలసీని విక్రయిస్తుంది బీమా సంస్థ. అలా మీరు పాలసీ తీసుకునే సమయంలో మీ వివరాలన్నీ ఎలాంటి మిస్టేక్స్ లేకుండా చెప్పాలనే కండిషన్ ఉంటుంది. అయినప్పటికీ, చాలా మంది పాలసీ తీసుకునేటప్పుడు కొన్ని తప్పులు చేస్తుంటారు. ఫలితంగా కొన్నిసార్లు పాలసీ తిరస్కరణకు గురవుతుంది. అనుకోని పరిస్థితుల్లో పాలసీదారుడి నామినీలు, వారసులు ఆ పాలసీని క్లెయిం చేయాల్సివచ్చినప్పుడు నానా ఇబ్బందులు పడుతుంటారు. అలాకాకుండా ఉండాలంటే పాలసీ తీసుకునేటప్పుడు, దాని నిర్వహణలోనూ పాలసీదారుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు చూద్దాం.

**సకాలంలో చెల్లించాలి**
ఎవరైనా జీవిత బీమా పాలసీని తీసుకున్నప్పుడు ప్రీమియాన్ని సకాలంలో కట్టాలి. ఇది ప్రాథమిక బాధ్యత కూడా. ప్రీమియం టైమ్ టూ టైమ్ చెల్లించినప్పుడే పాలసీ యాక్టివ్?గా ఉంటుంది. లేకపోతే పాలసీ రద్దు అయ్యే ఛాన్స్ ఉంటుంది. అప్పుడు బీమా పాలసీ ఉన్నా, ఉపయోగం ఉండదని గుర్తుంచుకోవాలి. పాలసీ యాక్టివ్?లో లేనప్పుడు నామినీలు దానిపై




పరిహారం కోరలేరు. అందుకే, పాలసీ తీసుకున్నవారు ప్రీమియం పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తుండాలని చెబుతున్నారు నిపుణులు.

**నామిని పేరు** లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న వ్యక్తి చనిపోయినప్పుడు, నామినీ ఆ పాలసీని క్లెయిమ్ చేసుకుంటారు. అందుకే, పాలసీ తీసుకున్నప్పుడు తప్పకుండా నామినీ పేరు ఉండేలా చూసుకోవాలి. ఈ విషయంలో మార్పులు, చేర్పులు చేసుకునే ఛాన్స్ కూడా ఉంటుంది. పాలసీకి నామినీని యాడ్ చేయకపోతే ఆ పాలసీ నుంచి పరిహారం క్లెయిమ్ చేసుకోవడం అంత సులభం కాకపోవచ్చంటున్నారు.

**నామినీకి ఆ వివరాలు చెప్పాలి**
మనలో చాలా మంది ఏదైనా జీవిత బీమా పాలసీ తీసుకున్నప్పుడు చేసే పెద్ద పొరపాటు ఏంటంటే, ఆ పాలసీ గురించి నామినీకి చెప్పకపోవడం. కానీ, ఈ మిస్టేక్ చేయొద్దంటున్నారు నిపుణులు. మీరు ఏదైనా లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ తీసుకున్నప్పుడు అది ఎక్కడ తీసుకున్నారు, ఎంత మొత్తానికి తీసుకున్నారు, అవసరమైనప్పుడు ఎలా క్లెయిమ్ చేయాలి? ఎవరిని కాంటాక్ట్ అవ్వాలి? వంటి పూర్తి వివరాలను నామినీకి చెప్పాలి. అప్పుడే పాలసీదారుడికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు నామినీ వెంటనే క్లెయిమ్ దాఖలు చేయగలరని సూచిస్తున్నారు నిపుణులు.

**పాలసీని వివరంగా చదవాలి**
మీరు ఏదైనా జీవిత బీమా పాలసీ తీసుకునేటప్పుడు ఆ పాలసీ గురించి వివరంగా తెలుసుకోవాలి. అంటే, పాలసీ పత్రాన్ని క్షుణ్ణంగా చదివి అందులో పేర్కొన్న మినహాయింపులు, ఇతర నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవాలి. ఎలాంటి పరిస్థితుల్లో క్లెయిమ్ రిజెక్ట్ చేస్తారు అనే అంశాలపై ఉన్న డౌట్స్?ను క్లారిఫై చేసుకోవాలి. అవసరమైతే వాటిపై తగిన సూచనలు రాసి పెట్టాలి. అప్పుడు క్లెయిమ్ సెటిల్?మెంట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులూ ఎదురుకాకుండా ఉంటాయని చెబుతున్నారు.

**క్లెయిమ్ ఆలస్యం వద్దు**
జీవిత బీమా తీసుకున్న పాలసీదారుడు మరణించినప్పుడు నామినీలు వీలైనంత వేగంగా సంస్థను లేదా ఏజెంట్?ను కాంటాక్ట్ అవ్వాలి. సంబంధిత బీమా క్లెయిమ్ నిర్ణీత గడువు లోపే దాఖలు చేయాలి. అప్పుడే బీమా సంస్థలు టైమ్?కు పరిహారం చెల్లిస్తాయి. అదే, మీరు ఒకవేళ ఆలస్యంగా క్లెయిమ్ దాఖలు చేస్తే బీమా సంస్థ దాన్ని రిజెక్ట్ చేసే ప్రమాదం లేకపోలేదని నిపుణులు సూచిస్తున్నారు.

**అడిగిన పత్రాలను సమర్పించాలి**
పాలసీదారుడు మరణించినప్పుడు క్లెయిమ్ దాఖలు చేసే నామినీలు నిజమైన సమాచారాన్ని అందించాలి. ముఖ్యంగా పాలసీదారుడి మరణ ధ్రువీకరణ, కారణాలు, అవసరమైన ఫొటోలు, పోలీసు రిపోర్టు వంటి అవసరమైన పత్రాలన్నింటినీ యాడ్ చేయాలి. ఎందుకంటే, అడిగిన పత్రాలను సమర్పించకపోతే బీమా సంస్థ క్లెయిమ్?ను తిరస్కరించే ఛాన్స్ ఉంటుంది. మీరు ఏదైనా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి పాలసీ తీసుకునేటప్పుడు ఎలాంటి వివరాలనూ0 దాచకూడదు. కొన్ని వివరాలు చెప్పినప్పుడు కొద్దిగా బీమా ప్రీమియం పెరిగే ఛాన్స్ ఉంటుంది. ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన విషయాల్లో దాపరికం అస్సలు లేకుండా చూసుకోవాలి. ఎందుకంటే, పాలసీదారుడు రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చినట్లు తేలితే.. బీమా సంస్థ ఆ పాలసీ క్లెయిమ్?ను పరిష్కరించడానికి ఇష్టపడదని గుర్తుంచుకోవాలి.కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించే జీవిత బీమా పాలసీల విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలి. పాలసీదారులు పాలసీ తీసుకునే టైమ్?లో నిబంధనలన్నీ పాటిస్తే.. అనుకోని పరిస్థితుల్లో నామినీ పాలసీని క్లెయిమ్ చేసినా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ఉంటాయని సూచిస్తున్నారు నిపుణులు.

# జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

- **సీఈవో సుదర్శన్‌రెడ్డి**

**టి మీడియా, మే 16, హైదరాబాద్ బ్యూరో :**



ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగబోతున్నారు. వచ్చే 15 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియ వివరాలను ఆయన హైదరాబాద్‌లో వెల్లడించారు.

ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్
తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 15 నుంచి సర్ ప్రక్రియ మొదలవుతుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తారని వివరించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటర్‌కు రెండేసి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశముందని తెలిపారు.

అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యం
ఓటరు జాబితా డ్రాఫ్ట్‌ను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటు వెబ్‌సైట్‌లోనూ పెడతామన సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపవచ్చని, అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో అనర్హులను తొలగించడమే సర్ లక్ష్యమని వెల్లడించారు.

voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా ఎన్యుమరేషన్
బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సీఈవో తెలిపారు. ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని, ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలని అన్నారు. ఇంకో ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్‌ఫామ్‌గా ఉంచుకోవచ్చని చెప్పారు. ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందని, జశీవతీం.వఓఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత మళ్లీ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరగబోతుందని తెలిపారు.

# 102 కిలోమీటర్లు-రూ.4450 కోట్లు వ్యయం

- **మూడు జిల్లాలను కలుపుతూ సెమీ రింగ్ రోడ్డు**

**టి మీడియా, మే 16, విజయనగరం:**
కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలో నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించింది. భవిష్యత్తు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అనకాపల్లి, విశాఖపట్నం విజయనగరం జిల్లాలను అనుసంధానించే ఒక సెమీ-రింగ్ రోడ్డును నిర్మించే ప్రణాళికను ప్రభుత్వం రూపొందిస్తోంది. 102 కిలోమీటర్ల దూరం విస్తరించి ఉండే ఈ మార్గాన్ని 4, 6 లేదా 8 లేన్లతో నిర్మించనున్నారు. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలాన్ని, విజయనగరం జిల్లాలోని భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించేలా దీనిని రూపొందించారు.



**ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రతిపాదన**
ఈ రహదారిపైకి వాహనాలను ఎక్కడిపడితే అక్కడ అనుమతించరు. కేవలం నిర్దేశిత ప్రవేశ నిష్క్రమణ పాయింట్ల వద్ద మాత్రమే ప్రవేశం పరిమితం చేస్తారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఇటువంటి ప్రాజెక్టు చేపట్టడం ఇదే ప్రథమం. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు విశాఖపట్నం చుట్టూ పూర్తి స్థాయి రింగ్ రోడ్డును నిర్మించాలనేది తొలుత ఉన్న ప్రతిపాదన అయినప్పటికీ, భౌగోళిక పరిమితుల కారణంగా అది సాధ్యం కాదని నిర్ధారించారు.

**దీని గురించి సమగ్ర నివేదిక ప్రాజెక్ట్**
తత్ఫలితంగా ప్రత్యామ్నాయ మార్గంగా పొరుగు జిల్లాలను కలుపుతూ అర్ధచంద్రాకారంలో సాగే సెమీ-రింగ్ రోడ్డును ఖరారు చేశారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన 'సమగ్ర ప్రాజెక్టు నివేదిక' తయారీ బాధ్యతను, గత డిసెంబరులో ఒక కన్సల్టెన్సీ సంస్థకు అప్పగించారు. ఈ నెల చివరి నాటికి డిపి??ఆర్ సిద్ధమవుతుందని భావిస్తున్నారు. రాబోయే 50 ఏళ్లలో విశాఖపట్నం ప్రాంతంలో జరగబోయే పట్టణ విస్తరణ అంచనాల ఆధారంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు.

**భూసేకరణ లేదా భూ సమీకరణ**
ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయం రూ.4,449 కోట్లుగా ఉంది. మొత్తం 12,114 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఇందులో 8,000 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు చెందినది. ట్రాఫిక్, సామాజిక పర్యావరణ ప్రభావ అంచనాలకు సంబంధించిన అధ్యయనాలు ఇప్పటికే పూర్తయ్యాయి. వచ్చే నెల 15వ తేదీ నాటికి ఈ ప్రాజెక్టు పనులను పట్టాలెక్కించాలని మంత్రి నారాయణ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఒకవేళ భూసేకరణ ప్రక్రియ క్లిష్టంగా మారితే, ప్రత్యామ్నాయంగా 'భూ సమీకరణ' పద్ధతిని అనుసరించాలని అధికారులు యోచిస్తున్నారు.

**మూడు జిల్లాల్లో, కింది మండలాల్లో**
విజయనగరం: భోగాపురం, డెంకాడ, కొత్తవలస
విశాఖపట్నం: భీమిలి, పద్మనాభం, అనకాపల్లి: కె.కోటపాడు, చోడవరం, అనకాపల్లి, కశింకోట, మునగపాక, అచ్యుతాపురం, యలమంచిలి, రాంబిల్లి.

# 'అమ్మా ఆ పిల్ల వల్ల నేను ఆగమైతున్నా'

- **అంటూ యువకుడి ఆత్మహత్య**

**టి మీడియా ,మే 16, అబ్దుల్లాపూర్?మెట్ :**



ఈరోజుల్లో ప్రేమ వ్యవహారాల కారణంగా మోసపోయామని తెలిసి యువత ప్రాణాలు తీసుకుంటుంది. ముక్కుముఖం తెలియని వారిని ప్రేమించి కొన్నేళ్ల పరిచయంతోనే వారే ప్రపంచంగా జీవిస్తున్నారు. ఇద్దరిలో ఎవరో ఒకరు ఈ ప్రేమ వద్దని వెళ్లిపోతే ఆత్మహత్యే శరణ్యంగా భావిస్తున్నారు. ఆఖరికి కన్నవాళ్లకు కడుపుకోత మిగిల్చి వెళుతున్నారు. ఇలాంటి ఘటనలు ఎన్నో వెలుగులోకి వచ్చాయి. అయితే అచ్చం అలాంటి ఘటనే అబ్దుల్లాపూర్?మెట్? మండలం కోహెడ గ్రామంలో చోటు చేసుకుంది. దానికి సంబంధించిన వివరాలు ఇవే.

**చనిపోయేముందు వీడియో రికార్డు**
"అమ్మా, నాన్నా నన్ను క్షమించండి. మీ నుంచి నాకు ఏ బాధలేదు. ఆ పిల్లవల్ల నేను ఆగమైపోతున్నా, సచ్చిపోతున్నా, ఆమెని వదిలిపెట్టొద్దు. నా ఫోన్లో అన్ని వివరాలు ఉన్నాయి. ఆమె నన్ను మోసం చేసింది. మాకు కొడుకు కూడా పుట్టాడు" అని ఓ సెల్ఫీ వీడియో రికార్డు చేసి ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.

**వెలుగులోకి దిగ్భ్రాంతికర వివరాలు**
ఆ యువకుడు, యువతి వివాహం చేసుకోకుండానే సహజీవనం సాగిస్తూ కలిసి నివసించారు. ఈ సమయంలో వారికి ఒక మగబిడ్డ జన్మించాడు. ఆ తర్వాత, వారు విడిపోయారు. ఆ కొద్ది రోజులకే, ఆ యువతి వేరొక వ్యక్తిని వివాహం చేసుకుంది. అయితే, ఆ జంటకు జన్మించిన మగబిడ్డ ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడు, అతని పరిస్థితి ఏమిటి అనే విషయాలు మాత్రం ఇప్పటికీ అంతుచిక్కకుండానే ఉన్నాయి.

**క్యాబ్? డ్రైవింగ్? చేస్తూ కుటుంబానికి దూరంగా**
పోలీసుల వివరాల ప్రకారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామానికి చెందిన వల్లపు గోవర్ధన్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఈ వృత్తిని కొనసాగిస్తూ, గత నాలుగేళ్లుగా అతను తన కుటుంబానికి దూరంగా నివసిస్తున్నాడు. ఈ క్రమంలో యాచారం మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన యువతితో అతను ప్రేమలో పడ్డాడు. అలా ఆ జంట కలిసి జీవించడం ప్రారంభించింది. వీరి కలయిక ద్వారా వారికి ఒక మగబిడ్డ జన్మించాడు. అయితే, ఈ నెల 6వ తేదీన, ఆ యువతి తన మేనమామ కుమారుడిని వివాహం చేసుకుంది. ఈ విషయం తెలుసుకుని, తీవ్రమైన మనోవేదనకు గురైన గోవర్ధన్ ఈనెల 12వ తేదీన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.


**మీడియాకు చెప్పకపోయిన విషయం వెలుగలోకి**
తన కుమారుడి మరణ వార్త తెలిసిన వెంటనే, మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషాదానికి యాచారం మండలానికి చెందిన ఒక యువతి కారణమని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ విషయాన్ని బయటికి వెళ్తే ఆ యువతి పరువుకు, భవిష్యత్తుకు భంగం కలుగుతుందని, మీడియాకు వెల్లడించకూడదని అనుకున్నారు. అయినప్పటికీ, శుక్రవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆధారాల కోసం మృతుడి మొబైల్ ఫోన్‌ను విశ్లేషణ నిమిత్తం ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి (ఎఫ్?ఎస్?ఎల్?) పంపినట్లు పోలీసులు తెలిపారు.

**ఇంతకీ ఆ బిడ్డ ఏమయ్యాడు?**
వివాహం చేసుకోకుండానే గర్భం దాల్చడంతో ఓ ఆస్పత్రిలో గర్భస్రావం చేసుకోవడానికి యువతి ప్రయత్నించింది. వీలుకాకపోవడంతో మగబిడ్డకు జన్మిచ్చింది. ఆ బాబును ఏం చేశారో తెలియడం లేదు. ఎవరికైనా అమ్మారా? లేక ఎక్కడైనా వదిలేశారా అనే విషయంపై పోలీసులు దృష్టి సారించారు. సెల్ఫీ వీడియో రికార్డులో బాబును ఎవరికో ఇప్పించిందని యువకుడు ఆరోపించాడు. ఆ యువతి మాత్రం బాబు గురించి అతనికే తెలుసని చెబుతోంది.

# బోరు బావిలో పడిన నాలుగేళ్ల మనవడు

- **రక్షించే క్రమంలో తాత మృతి**


**టి మీడియా ,మే 16, నల్గొండ :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఊట్లపల్లిలో విషాదం చోటుచేసుకుంది. బోరుబావిలో పడిన నాలుగేళ్ల బాలుడిని రక్షించేందుకు వెళ్లిన తాత, అదే బోరుబావిలో చిక్కుకున్నారు. ఘటనా స్థలికి వెళ్లి తాత, మనవడు హేమాన్షును బోరు బావి నుంచి పోలీసులు బయటకు తీశారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ఊపిరాడక తాత వెంకన్న (53) మృతి చెందారు.

# వాసవి మాత ఆలయంలో వైశాఖ అమావాస్య వేడుకలు

**టీ మీడియా, మే 16 ,పెబ్బేరు :**



పెబ్బేరు పట్టణంలో వైశాఖ అమావాస్య సందర్భంగా పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం ఆకుల పూజ నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు అనంతరం మహా మంగళహారతి స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలో పట్టణానికి చెందిన మల్యాల అరవకృష్ణ జన్మదినం సందర్భంగా అతడి తల్లిదండ్రులు అనిల్, రవళి, నానమ్మ తాతయ్యలు మల్యాల శ్రీనివాసులు, శోభారాణిల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాతో సత్కరించారు.

# విమానంలో ఫొటోలు తీశాడని పదేళ్ల జైలు శిక్ష

- **దుబాయ్ కోర్టు సంచలన తీర్పు**

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో :**



చేతిలో ఫోన్ ఉంది కదా అని, ఓ భారతీయ యువకుడు విమానం లోపల సరదాగా ఫొటోలు, వీడియోలు తీశాడు. కట్ చేస్తే, 22 నెలల తర్వాత 2026 మే 14న ఆయనకు దుబాయ్ కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్షను విధించింది. ఈ సంచలన తీర్పు గురించి తెలిశాక, బిహార్‌లోని ఆ యువకుడి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఎలాగైనా తమ వాడిని దుబాయ్ కోర్టు విధించిన శిక్ష నుంచి కాపాడాలంటూ బాధిత కుటుంబీకులు గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. ఇంతకీ భారతీయ యువకుడికి ఎందుకింత పెద్ద శిక్షను విధించారు ? విమానంలో ఫొటోలు, వీడియోలు తీయడం అంతపెద్ద నేరమా? బాధిత కుటుంబం వాదన ఏమిటి ? భారత సర్కారు న్యాయ సహాయం చేయనుందా ? ఈ కథనంలో తెలుసుకుందాం.

**అసలేం జరిగింది ?**
అది బిహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా సదర్ బ్లాక్‌లోని రఫీ ఇందర్వా గ్రామం. ఈ ఊరికి చెందిన అమీరుల్ మియా కుమారుడు వసీం అక్రమ్ ఉపాధి కోసం 22 నెలల క్రితం దుబాయ్‌కు వెళ్లాడు. భారత్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు ఓ అంతర్జాతీయ విమాన సర్వీసులో వెళ్తుండగా, యూఏఈ దేశ సరిహద్దుల్లో విమానం ఎగురుతుండగా తన ఫోనుతో ఫొటోలు, వీడియోలు తీశాడు. వసీం ప్రయాణించిన నిర్దిష్ట విమానయాన సంస్థ పేరు, ఫ్లైట్ నంబర్ వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా దుబాయ్ అధికార వర్గాలు బహిర్గతం చేయలేదు. దుబాయ్‌లోని కఠినమైన భద్రత, వ్యక్తిగత గోప్యత చట్టాల ప్రకారం విమానం లోపల ఫొటోలు తీయడం తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. ఈవిషయం తెలియక వసీం విమానంలో ఫొటోలు, వీడియోలను క్లిక్ మనిపించాడు.

**ఎప్పుడు అరెస్టు చేశారు ?**
విమానంలో ఫొటోలు తీసిన విషయం నిర్ధరణ కావడంతో దాదాపు రెండు నెలల క్రితం ఓ శుక్రవారం రోజున మధ్యాహ్నం నమాజు ముగించుకొని వసీం ఇంటికి వెళ్తుండగా దుబాయ్ పోలీసులు అరెస్టు చేశారు. తాను కేవలం జ్ఞాపకం కోసమే విమానంలో ఫొటోలు తీశానని వసీం చెప్పినా అక్కడి పోలీసులు వినిపించుకోలేదు. తాను నేరపూరిత ఉద్దేశంతో విమానంలో ఫొటోలు తీయలేదని వసీం గొంతుచించుకున్నా దుబాయ్ స్థానిక కోర్టు సైతం పరిగణనలోకి తీసుకోలేదు. ఈ కేసుపై విచారణ జరిపిన దుబాయ్ స్థానిక కోర్టు చివరకు 2026 మే 14న ఆయనకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది.

**వసీంను కాపాడండి**
యూఏఈలో వసీం కూలి పనులు చేసేవారు. ఆయన ప్రతినెలా ఇంటికి పంపే వేతనం డబ్బులపైనే యావత్ కుటుంబం నడుస్తుంటుంది. వారిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. దుబాయ్ కోర్టు విధించిన శిక్ష నుంచి వసీంను కాపాడాలంటూ గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్ పవన్ కుమార్ సిన్హాను వసీం కుటుంబీకులు ఆశ్రయించారు. వసీం పూర్తిగా నిర్దోషి అని, అతడు నేరపూరిత ఉద్దేశంతో విమానంలో ఫొటోలను తీయలేదని వారు మెజిస్ట్రేట్‌కు తెలిపారు. వసీం ఒక సాధారణ యువకుడని, జ్ఞాపకాలను భద్రపర్చుకోవడానికే ఫొటోలను తీశాడని చెప్పారు. యూఏఈ నియమ, నిబంధనలు వసీంకు పెద్దగా తెలియవన్నారు. వసీంపైనే ఆధారపడి తల్లిదండ్రులు, సోదరి, భార్య సల్మా ఖాతూన్, ఇద్దరు పిల్లలు జీవిస్తున్నారంటూ జిల్లా మెజిస్ట్రేట్‌కు ఆయన కుటుంబీకులు ఒక దరఖాస్తును సమర్పించారు. దీని ప్రకారం, ప్రస్తుతం వసీం భార్య కూడా అనారోగ్యంతోనే బాధపడుతున్నారు. వారి కుటుంబానికి వేరే ఆదాయ మార్గమేదీ లేదు.

**కేంద్ర హోం శాఖకు నివేదిక పంపుతాం**
'గోపాల్‌గంజ్ జిల్లాకు చెందిన వసీంకు దుబాయ్‌లో జైలుశిక్ష పడిన అంశాన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం. న్యాయ సహాయం కోరుతూ బాధిత కుటుంబం నుంచి అందిన విన్నపాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తాం. కేంద్ర ప్రభుత్వం చొరవ చూపితే తదుపరి చర్యలు సాధ్యమవుతాయి. దీనిపై కేంద్ర హోం శాఖకు నివేదిక పంపాలని ఆదేశించాను' అని గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్ పవన్ కుమార్ సిన్హా తెలిపారు.

**న్యాయంపై ఆశ**
తాము పేదవాళ్లమని, నిస్సహాయులమని వసీం కుటుంబం చెబుతోంది. వసీం సంపాదనే, వారి కుటుంబానికి ఏకైక జీవనాధారం. ఇప్పుడు, ఆయనకు దుబాయ్‌లో జైలు శిక్ష పడటంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ప్రభుత్వం సహాయంతో తమ కుమారుడికి న్యాయం జరుగుతుందనే ఆశలో ఆ కుటుంబం ఉంది.

# మధ్య రోడ్డు కళ నిజం చేసిన మంత్రి, ఎమ్మెల్యే

**టీ మీడియా, మే 16 ,పెబ్బేరు:**



పెబ్బేరు మండలంలోని వై శాఖాపూర్ నుండి రేచింతలకు ప్రయాణం అంటే డబ్బాలో గులక రాళ్ళు వేసి ఊపినట్టే అలాంటిది ఎన్నో ఏళ్లుగా కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన రోడ్డు శాఖాపూర్ రేచింతల గ్రామాల మధ్య సమస్యకు మంత్రి వాకిటి శ్రీ హరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఇద్దరి కృషితో నాలుగు కోట్లతో 4 కి మి బీటీ రోడ్డు మంజూరు చేయించడం జరిగింది. శాఖాపూర్ సర్పంచ్ కె ఎన్ నికిత ,రేచింతల సర్పంచ్ ప్రశాంతి కిరణ్, కాంగ్రెస్ నాయకులు కావాలి గోవిందు నాయుడు, మేకల లక్ష్మణ్ యాదవ్, జలువల మన్యం, తదితరులు మంత్రిని ఎమ్మెల్యే ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .అలాగే శాఖాపూర్ రేచింతల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు గ్రామ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం

- **మంత్రి జూపల్లి కృష్ణారావు**

**టి మీడియా ,మే 16, కొల్లాపూర్ :**



ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ఆసుపత్రికి నేటి నుంచే 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మంత్రి ప్రకటించారు. ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంతో ఇకపై విద్యుత్ అంతరాయం లేకుండా డయాలసిస్ సేవలు కొనసాగుతాయని తెలిపారు.ప్రభుత్వ దవాఖానాల్లోనే ఆధునిక వైద్య సేవలు, పరీక్షలు, నాణ్యమైన మందులు ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిలో త్వరలోనే సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. డయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్లు, ఏసీల ఏర్పాటు చేయడంతో పాటు రోగుల కోసం మరో అంబులెన్స్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. 2018లో రూ.22 కోట్ల వ్యయంతో మంజూరైన 100 పడకల నూతన ఆసుపత్రి భవన పనులు పూర్తయ్యాయని, త్వరలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి వద్ద రూ.5 లక్షల వ్యయంతో నూతన బస్ షెల్టర్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని నిరంతరం పర్యవేక్షిస్తూ రోగులకు అండగా ఉండాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదం, నలుగురు మృతి

**టి మీడియా ,మే 16, కాకినాడ :**




కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలు కొవ్వూరు బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మృతులను చీడిగ గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యవతి (60), పాలిక కృష్ణవేణి (35), చిట్టెమ్మ (45), చెల్లూరి అన్నవరం (45)గా గుర్తించారు. మట్టపర్తి అరుణ కుమారి, పాలిక నాగమణి తీవ్రంగా గాయపడ్డారు.

**కార్మికులు దుర్మరణం బాధాకరం**
కాకినాడ రూరల్ కొవ్వూరు బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కార్మికులు దుర్మరణం పాలవడం కలచివేసిందని మంత్రి నారా లోకేశ్? దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పనులకు వెళ్తూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబ సభ్యులకు లోకేశ్? ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మంత్రుల దిగ్భ్రాంతి**
కాకినాడ జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం బాధాకరమని మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, నారాయణ అన్నారు. కొవ్వూరు బ్రిడ్జి వద్ద ఉపాధి శ్రామికుల మృతి తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కాకినాడ జీజీహెచ్ వైద్య అధికారులకు సూచించారు. బాధితులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉపాధి పనులకు వెళ్తున్న సమయంలో జరిగిన ప్రమాదం ఘటన దురదృష్టకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆకాంక్షించారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళలు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని నారాయణ అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశింశారు.

# మళ్లీ నీట్ కోచింగ్‌లో విద్యార్థులు

- ఫోన్లు చేస్తున్న కళాశాలలు, శిక్షణ సంస్థలు

**టి మీడియా, మే 16, హైదరాబాద్ బ్యూరో :**

ఎంబీబీఎస్? సీటే లక్ష్యంగా పెట్టుకుని కష్టపడిన విద్యార్థులు నీట్? రాసి ఇంటి బాట పట్టిన పది రోజుల్లోనే తిరిగి కోచింగ్?కి రావాల్సి వస్తోంది. నీట్? ప్రశ్నపత్రం లీకుతో పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్?టీఏ ప్రకటించిన ఒకట్రెండు రోజుల నుంచే కళాశాలలు, శిక్షణ సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు ఫోన్?కాల్స్? చేస్తున్నారు. తాజాగా నీట్? పరీక్ష జూన్? 21న ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి తరగతులకు విద్యార్థులందర్నీ రప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.



**10-15 శాతం మంది శిక్షణకు రాకపోవచ్చు**

ఈ నెల 18న సోమవారం నుంచి శిక్షణ పూర్తిస్థాయిలో ప్రారంభం కానుంది. ఈ నెల 3వ తేదీన జరిగిన నీట్?కు తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు 70 వేల మందికిపైగా హాజరయ్యారు. వారిలో 30 వేల మంది వరకు గురుకుల విధానంలో శిక్షణ తీసుకున్నారని, మిగిలిన వారంతా డే స్కాలర్లుగా ఉంటూ పరీక్షకు హాజరయ్యారని నీట్? శిక్షణ నిపుణుడు శంకర్?రావు పేర్కొన్నారు. మే 3న పరీక్ష రాయని వారు, ఇక తమ శక్తి సరిపోదని, ఇళ్ల వద్దే సన్నద్ధమవుతామని భావించేవారు కనీసం 10-15 శాతం మంది శిక్షణకు రాకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**శిక్షణ ఉచితమే - హాస్టల్ ఫీజు తప్పదా?**

నీట్? రద్దు నేపథ్యంలో కోచింగ్‌కు ఫీజు వసూలు చేయడం లేదు. 35 రోజులపాటు హాస్టళ్లలో ఉండాల్సి వస్తుంది. దాని కోసం గదుల స్థాయి, వసతులకు అనుగుణంగా రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేయక తప్పదని శిక్షణ సంస్థల నిర్వాహకులు తెలుపుతున్నారు. పరీక్ష అనంతరం దూరప్రాంతాలకు వెళ్లిన వారు బస్సు, కార్ల అద్దె, ఇతర ఖర్చులతో పాటు మరో రూ.5వేల వరకు ఉండొచ్చని అంటున్నారు. మరోవైపు జూన్ 1 నుంచి రెగ్యులర్ ఇంటర్ తరగతులు ప్రారంభమవుతాయని ఓ కళాశాల డీన్? తెలిపారు. నీట్ పరీక్ష జూన్ 21న జరుగుతుంది. అంటే 20 రోజులపాటు తరగతుల నిర్వహణ, హాస్టల్ వసతులకు సమస్యలు వస్తాయి. అందుకు తాత్కాలికంగా కొన్ని భవనాలు తీసుకోవాల్సిన పరిస్థితి రావొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.'ప్రతి విద్యార్థిని సంప్రదించి ట్రైనింగ్? ప్రారంభమైందని చెబుతున్నాం. ఇప్పటికే దగ్గరున్న విద్యార్థులు శిక్షణకు వచ్చారు. ఒకట్రెండు సంవత్సరాలు లాంగ్? టర్మ్? కోచింగ్? తీసుకున్న వారిలో కొందరు ఇళ్ల వద్దే చదువుకోవచ్చు. మరి కొంతమంది రాకపోవచ్చు" - కృష్ణ చైతన్య, నానో అకాడమీ డైరెక్టర్?

**పుస్తకాలను చదివేందుకు కొన్ని టిప్స్ ?**

ఎన్?సీఈఆర్?టీ పుస్తకాలను ఏదో మొక్కుబడిగా చదవకుండా ప్రతి టాపిక్?ను విశ్లేషణాత్మకంగా చదవాలి.ఒక కాన్సెప్టును నేర్చుకున్న తర్వాత నీట్? పరీక్షలో అడిగిన వాస్తవిక ప్రశ్నలకు దాన్ని వార్తింపజేసేలా కసరత్తు చేయండి. ఎన్?సీఈఆర్?టీ కంటెంట్?పై ప్రత్యేకంగా దృష్టి సారించే గత పరీక్ష పేపర్లు, మాక్? టెస్టులను గమనించండి. దానిలో మీరు చేసిన తప్పులను విశ్లేషించుకోండి. ఆ సబ్జెక్ట్?పై లోతైన అవగాహన కోసం ఆ కాన్సెప్టులను మరోసారి తిరిగి చూసేలా ప్రణాళిక వేసుకోండి.ఎన్?సీఈఆర్?టీ పుస్తకాల్లో సమాచారంతో కూడిన డయాగ్రమ్స్?, బొమ్మలు చాలా ఉంటాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించండి. వాటిలో పేర్కొన్న సమాచారాన్ని అర్థం చేసుకొని మీరు ఎంతవరకు గ్రహిస్తున్నారో పరీక్షించేందుకు వాటిని మీరే సొంతంగా గీసేందుకు ప్రయత్నించడం ద్వారా ఫలితం ఉంటుంది. మీరు చదివిన వాటిని మీ సొంత మాటల్లో పాయింట్లుగా రాసుకోవడం అలవరుచుకుంటే ఆ టాపిక్స్? గుర్తుండటంతో పాటు అవగాహన స్థాయి మెరుగవుతుంది.

# సమర్థవంతంగా ఎస్ఐఆర్ నిర్వహించాలి

- జూన్ 24 నుంచి జులై 25 వరకు ఇంటింటి సర్వే
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**టి మీడియా, మే 16,భద్రాద్రి కొత్తగూడెం:**

జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి సర్వే ప్రక్రియపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి సంబంధిత అధికారులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తారన్నారు.రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15 నుంచి 22 వరకు ఇంటింటి సర్వే ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. జూన్ 24 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను పంపిణీ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు.ప్రజలకు తమ పరిధిలోని బీఎల్ఓల పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాలు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రముఖుల పేర్లు ఓటరు జాబితాలో లేకపోవడం వంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.ఫారం-6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ అయిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను నవీకరించాలని తెలిపారు.ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఐటీ బృందానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, బీఎల్ఓలు మొబైల్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించాలని తెలిపారు.ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. గత సమావేశం నుంచి ఇప్పటివరకు 17 వేల మ్యాపింగ్ పూర్తి చేశామని వెల్లడించారు. జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. బీఎల్ఓలకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందిస్తూ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేస్తామని అన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బర్రెలకు నష్టపరిహారం అందజేత

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో:**

వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో కరెంట్ షాక్‌తో మృతిచెందిన బర్రెల యజమానులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందజేశారు.అక్టోబర్ 24న పూసల చెరువు సమీపంలో జరిగిన ప్రమాదంలో మొత్తం 8 బర్రెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి.తీవ్రంగా నష్టపోయిన రైతులు ఆర్థిక సహాయం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని ఆశ్రయించారు. రైతుల పరిస్థితిని గుర్తించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకున్నారు.విద్యుత్ శాఖ అధికారులు ఒక్కో బర్రెకు రూ.40,000 చొప్పున నష్టపరిహారం మంజూరు చేశారు.మద్దులకొల్ల మల్లయ్య భార్య గీత: రూ.2,40,000 (6 బర్రెలు)భాస్కర్ రెడ్డి: రూ.80,000 (2 బర్రెలు)చెక్కులను



శనివారం డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, విద్యుత్ శాఖ తరఫున జిల్లెల తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ కావలి జ్యోతి గోపాల్ కలిసి బాధితులకు చెక్కులను అందజేశారు. ఆర్థిక సహాయం అందించినందుకు బాధిత రైతులు గీత, భాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి, డాక్టర్‌జిల్లెల చిన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లోకా రెడ్డి, రంగారెడ్డి, కురుమయ్య, కురువమ్మ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాలకు న్యాయం చేయాలి

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో:**

పాన్గల్ మండలం దావాజిపల్లి గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల్లో నివాసం ఉంటున్న దళిత కుటుంబాలను ఖాళీ చేయాలంటూ కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారు. బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది.పేద దళిత కుటుంబాల గృహ అవసరాల కోసం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి సుమారు 30 దళిత కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్లతో పాటు ప్లాట్లు కేటాయించింది. అధికారులే స్వయంగా స్థలాలు చూపించారు. లబ్ధిదారులు అప్పులు చేసి గుడిసెలు, ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించారు. కొందరు ఇప్పటికే ఇండ్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు.ప్రస్తుతం కొందరు వ్యక్తులు "ప్రభుత్వం మాకు డబ్బులు ఇవ్వలేదు, ఈ భూమి వల్ల మాకు నష్టం జరిగింది" అనే సాకుతో దళిత కుటుంబాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఇండ్ల స్థలాలు ఖాళీ చేయాలని బెదిరిస్తూ, మానసికంగా వేధిస్తూ, భయాందోళనలకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.సమాచారం అందుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వనపర్తి జిల్లా కమిటీ దావాజిపల్లిని సందర్శించి బాధితులతో మాట్లాడింది. బాధితులు పట్టాలు, పత్రాలు చూపించి తాము చట్టబద్ధమైన లబ్ధిదారులమని తెలిపారు.ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ "ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన స్థలాల్లో నివసిస్తున్న దళిత కుటుంబాలను భయపెట్టడం రాజ్యాంగ విరుద్ధం. ఇది దళితుల హక్కులపై దాడి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం ఇది తీవ్రమైన నేరం" అని ఖండించారు.జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్, పోలీసు అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలి.బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.బాధిత కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించాలి.స్థానిక తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దళిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు కుల సంఘాలు, ప్రజాసంఘాలు జిల్లా వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, పాన్గల్ మండల అధ్యక్షులు పెరుమళ్ళ రామకృష్ణ మాదిగ, సోషల్ మీడియా నాయకులు వర్మ మాదిగ, బాధిత కుటుంబాలు, కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతుల ప్రదానం

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో:**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వనపర్తిలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జరిగిన 'విద్యావారం' కార్యక్రమంలో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, క్విజ్, డిబేట్లకుశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య విజేతలను శాలువాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు.పెద్దగూడెం సర్పంచ్ పుష్పలత శివకుమార్ పాల్గొని విద్యార్థినులకు టీ-షర్ట్స్ అందజేశారు.మునీశ్వరి, మేఘన, తులసి విజేతలుగా నిలిచారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పోతురాజు శ్రీనివాస్, డాక్టర్ జి. సుష్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కే. దామోదర్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ జగదీశ్వరయ్య, డాక్టర్ ఎల్. పుష్ప, మన్యం, స్వామి, స్రవంతి, మంజుల, యువరూప, లక్ష్మి, విజయలక్ష్మి తదితర లెక్చరర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.







## "ప్రకృతి అందాల నడుమ హైస్పీడ్ రైలు ప్రయాణం"

- హైదరాబాద్ టూ బెంగళూరు

**టి మీడియా, మే 16, హైదరాబాద్ బ్యూరో :**

రెండు ప్రముఖ ఐటీ మహానగరాలైన హైదరాబాద్? టూ బెంగళూరులను అనుసంధానం చేసేలా అత్యాధునిక రవాణా వ్యవస్థతో "హైస్పీడ్? రైలు కారిడార్ ప్రాజెక్టు"కు అడుగులు ముందుకు వేసింది. నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న తుది అలైన్‌మెంట్ క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ ప్రస్తుతం ముగింపు దశకు చేరుకుంది. ఈ నూతన ప్రయాణం కోకాపేట నుంచి ప్రారంభమై శంషాబాద్ మీదుగా నల్లమల అటవీ ప్రాంతం నుంచి సాగుతుంది. ప్రకృతి సోయగాలకు పేరుగాంచిన మన్ననూరు, సోమశిల ప్రాంతాల మీదుగా ప్రాథమిక ఎలైన్?మెంట్?ను గుర్తించారు.

హైదరాబాద్? నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు హైస్పీడ్ (బుల్లెట్?) రైలు కారిడార్లలో హైదరాబాద్? నుంచి బెంగళూరు మార్గం అందులో ఒకటి. అయితే ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్? నుంచి బెంగళూరు ప్రాజెక్టు తెలంగాణలో మొదలై ఆంధ్రప్రదేశ్ మీదుగా కర్ణాటకలో ముగుస్తుంది. ఈ కారిడార్? రాష్ట్రంలో 205 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.



**ప్రభుత్వం సూచించిన మార్గం వైపు**

హైదరాబాద్? నుంచి బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్?ను నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ లిమిటెడ్? (ఎన్?హెచ్?ఎస్?ఆర్?సీఎల్?) మొదట శంషాబాద్, మహబూబ్?నగర్, వనపర్తి రోడ్?, కర్నూలు మీదుగా ప్రతిపాదించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్, మన్ననూరు టూ శ్రీశైలం మార్గంలో చేపట్టాలని సూచించింది. మహబూబ్?నగర్ వైపు రైలు మార్గం ఉండడం వల్ల హైస్పీడ్ కారిడార్? రైల్వే నెట్?వర్క్? లేని మార్గంలో చేపట్టాలని అనుకుంది. దీంతో ప్రాథమిక ఎలైన్?మెంట్ సర్వేలో మార్పులు జరిగాయి.

రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగానే శంషాబాద్, మన్ననూరు మార్గంవైపు ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ మొగ్గు చూపింది. మన్ననూరు తర్వాత , సోమశిలవైపు ఎలైన్?మెంట్?ను రూపొందించారు. తర్వాత ఈ మార్గం కర్నూలుకు కలుస్తుంది. మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు టైగర్? రిజర్వు ప్రాంతం. అంతేకాక ఈ మార్గం కూడా ఘాట్? రోడ్డులో ఉంటుంది. ఈ సర్వే ప్రక్రియ పూర్తైన తర్వాత సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్?) రూపొందించాల్సి ఉంటుంది. ప్రాథమిక సర్వేలోని అంశాలను డీపీఆర్?లో మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉంటుంది.

**ఎన్?హెచ్?ఎస్?ఆర్?సీఎల్ సర్వే**

కోకాపేట నుంచి శంషాబాద్? వరకు ఎలైన్?మెంట్?లో రెండు ఆప్షన్లను పరిశీలిస్తున్నారు. మొదటిది ఓఆర్?ఆర్? మీదుగా, రెండోది ఔటర్? రింగ్ రోడ్డు వెలుపల నుంచి ప్రతిపాదించారు. హైదరాబాద్? నుంచి బెంగళూరు హైస్పీడ్? రైలు కారిడార్? మార్గంలో ఎన్?హెచ్?ఎస్?ఆర్?సీఎల్ సర్వే నిర్వహిస్తోంది. తెలంగాణలో మొత్తం ఐదు ప్రదేశాల్లో నిర్మించాలని అనుకుంటుంది. అవి శంషాబాద్?, భారత్? ఫ్యూచర్? సిటీ, మన్ననూరు, సోమశిల, ఆమన్?గల్లు.

**హైస్పీడ్ కారిడార్?లతో తగ్గనున్న సమయం**

ఈ హైస్పీడ్? కారిడార్ రైలు ప్రాజెక్టులను 350 కిలోమీటర్ల వేగాన్ని తట్టుకునేలా డిజైన్ చేశారు. ఈ ఆపరేషనల్? స్పీడ్? గంటకు 320 కి.మీ. నిర్ణయించారు. ప్రస్తుతం హైదరాబాద్? నుంచి బెంగళూరు, చెన్నై, పుణె నగరాలకు రైల్లో వెళ్లడానికి 12 నుంచి 15 గంటల సమయం పడుతుంది. కానీ ఈ రైళ్లు మాత్రం కార్యరూపంలోకి వస్తే 3 నుంచి మూడున్నర గంటలలోనే చేరుకోవచ్చు. అయితే హైస్పీడ్ కారిడార్?లో గరిష్ఠ వేగం 350 కిలోమీటర్లు ఉన్నప్పటికీ మలుపులు, స్టాపేజీలు మొదలైన అంశాలన్నీ పరిగణలోకి తీసుకుంటే సగటున వేగం 200 నుంచి 250 కిలోమీటర్ల మధ్య ఉండే అవకాశాలున్నాయి.

**భారీగా ఉపాధి అవకాశాలు**

హైస్పీడ్? కారిడార్? వల్ల హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై వంటి మెట్రో నగరాలతో పాటు మధ్య నగరాలకు వేగవంతమైన కనెక్టివిటీ అందుతుంది. ఈ ప్రాజెక్టులతో యువతకు భారీగా ఉపాధి అవకాశాలు రానున్నాయి. కానీ భూసేకరణ సమస్యలు , రూ.లక్షల కోట్ల వ్యయం అవసరం కావడంతో ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి చాలా సంవత్సరాలు పట్టేలా ఉంది. హైస్పీడ్? కారిడార్లు భారీ వ్యయం కావడంతో, పూర్తిగా ఏసీ కోచ్?లే ఉంటాయి. దీంతో రైళ్ల టికెట్? ధరలు కూడా భారీగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

# ట్యాక్స్ ప్లేయర్స్‌కు అలర్ట్- ఆన్‌లైన్‌లో

- ఐటీఆర్ ఫైలింగ్" స్టార్ట్-చివరి తేదీ జులై 31

**టి మీడియా, మే 16, ఢిల్లీ బ్యూరో :**

ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అలర్ట్. అసెస్మెంట్ ఇయర్ 2026-27కు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నుల ఫైలింగ్ మొదలైంది. ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు ఐటీఆర్-1, ఐటీఆర్-4 ఫారాలను తీసుకొచ్చినట్లు ఆదాయపు పన్ను విభాగం వెల్లడించింది. ఈ ఫారాలకు సంబంధించిన ఎక్సెల్ యుటిలిటీ, ఆన్‌లైన్ ఫైలింగ్ సౌకర్యం ఆదాయపు పన్ను ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది. అలాగే, ఆయా టూల్స్‌లని అధికారిక ఇన్‌కమ్ ట్యాక్స్ ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ క్రమంలో ఐటీఆర్? 1, ఐటీఆర్? 4 ఫారాలకు ఎవరు అర్హులు? ఐటీ రిటర్నులు ఫైల్? చేస్తే కలిగే ప్రయోజనాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.చిన్న, మధ్యస్థాయి పన్ను చెల్లింపుదారులు ఫైల్ చేసే ఐటీఆర్-1, ఐటీఆర్-4లను ఆదాయపు పన్ను శాఖ ఎనేబుల్ చేసింది. ఇ-ఫైలింగ్ పోర్టల్‌లో 2026-27 అసెస్?మెంట్? ఇయర్?కు గానూ ఎక్సెల్ యుటిలిటీ, ఆన్‌ఫైలింగ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు "ఎక్స్"లో పోస్ట్ పెట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆర్జించిన ఆదాయానికి సంబంధించి ఈ ఫారాల ద్వారా రిటర్నులు ఫైల్ చేయొచ్చని తెలిపింది.




**ఎప్పటిలోపు ఐటీఆర్? ఫైల్? చేయాలి**

వ్యక్తిగతంగా ట్యాక్స్? పే చేసేవారు ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి జులై 31ని చివరి తేదీగా నిర్ణయించారు. ఆడిట్ పరిధిలోకి రాని పన్ను చెల్లింపుదారులు ఐటీఆర్-4 దాఖలు చేసేందుకు ఆగస్టు 31వ తేదీ వరకు గడువు ఉంది. రిటర్నులు దాఖలు చేయడానికి ఆన్‌లైన్‌లో సదుపాయం అందుబాటులోకి వచ్చినప్పటికీ.. శాలరీలు పొందే వారికి ఫారం-16 జూన్‌లో అందే అవకాశం ఉంటుంది. వీరు అప్పుడే రిటర్నులు దాఖలు చేయడానికి వీలవుతుంది.

**ఐటీఆర్-1 (సహజ్)**

సంవత్సరం ఆదాయం రూ.50 లక్షల లోపు ఉన్నవారు ఈ ఫారాన్ని సమర్పించేందుకు అర్హులు. జీతం, ఒక ఇంటి ద్వారా వచ్చే ఇన్?కమ్?, ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయంతోపాటు, వ్యవసాయ ఆదాయం సంవత్సరానికి రూ.5,000 లోపు ఉన్నవారు దీనిని ఉపయోగించవచ్చు. అలాగే సెక్షన్ 112ఏ ప్రకారం లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ రూ.1.25 లక్షల లోపు ఉన్నవారు దీనికి అర్హులు.

**ఐటీఆర్-4 (సుగమ్)**

వ్యాపారం, వృత్తి ద్వారా రూ.50 లక్షల వరకు వార్షికాదాయం పొందుతున్న వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) దీన్ని ఉపయోగించి, రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 112ఏ ప్రకారం దీర్ఘకాలిక మూలధన లాభాలు రూ.1.25 లక్షల వరకు ఉన్నవారు ఈ ఐటీఆర్-4 ఫారాన్ని ఎంచుకోవచ్చు.

**ఐటీ రిటర్నుల వల్ల కలిగే లాభాలు**

నిర్ణీత గడువులోగా రిటర్న్ ఫైల్ చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆర్థిక నిపుణులు. అవేంటంటే.. రుణాలు కావాలనుకున్నప్పుడు బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలకు ఆదాయ రుజువు సమర్పించాల్సి ఉంటుంది. ఆ సమయంలో ఈ రిటర్న్? సాయపడతాయని అంటున్నారు. అంతేకాకుండా వీసా దరఖాస్తు సమయంలో ఐటీఆర్ సమర్పించడం వల్ల వీసా జారీ అవకాశాలు పెరుగుతాయని చెబుతున్నారు.ఐటీఆర్ ఫైల్ చేయడం వల్ల ఒక ఆర్థిక సంవత్సరంలో వచ్చే నష్టాలను తదుపరి సంవత్సరానికి జత చేయొచ్చంటున్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానం

**టీ మీడియా, మే 16, వనపర్తి బ్యూరో:**

వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆపరేషన్ కోసం అరుదైన ఏ నెగిటివ్ రక్తం అవసరమైన మహిళకు యువశక్తి ఫౌండేషన్ సభ్యుడు సకాలంలో రక్తదానం చేసి ఆదుకున్నారు.దావాజీ పల్లె గ్రామానికి చెందిన గౌతమి అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం ఏ నెగిటివ్ రక్తం అవసరమైంది. కుటుంబ సభ్యులు వెంటనే యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు నవీన్ గోబ్బూర్‌ను సంప్రదించారు.సమాచారం అందుకున్న వెంటనే నాగవరం గ్రామానికి చెందిన పసుపుల మహేష్ (కటింగ్ షాప్) స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏ నెగిటివ్ రక్తాన్ని దానం చేశారు.ఆర్ఎంఓ డా. జావీద్ హుసేన్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పసుపుల మహేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ గోబ్బూరు, ఆర్ఎంఓ డా. జావీద్ హుసేన్, రక్తదాత పసుపుల మహేష్, గణేష్ పాల్గొన్నారు. ఏ నెగిటివ్ లాంటి అరుదైన గ్రూప్ రక్తాన్ని దానం చేసి ప్రాణం నిలబెట్టిన మహేష్‌కు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.



## పరిహారం చెల్లించలేదని పనులను అడ్డుకున్న రైతులు

- జేసీబీ తొట్టెలో కూర్చొని నిరసన

**టి మీడియా, మే 16, విజయనగరం :**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి పనుల భూసేకరణ ప్రక్రియలో భాగంగా విజయనగరం జిల్లా భోగాపురం మండలం బైరెడ్డిపాలెం గ్రామంలో చోటు చేసుకున్న పరిణామాలు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీశాయి. విమానాశ్రయ అభివృద్ధి, అప్రోచ్ రోడ్డు విస్తరణ పనుల కోసం తమ భూములను తీసుకుని, ఇప్పటికీ సరైన పరిహారం చెల్లించలేదంటూ స్థానిక రైతులు పనులను అడ్డుకోవడంతో ఈ వివాదం ముదిరింది.భూములను తీసుకుని పరిహారం చెల్లించలేదంటూ భోగాపురం విమానాశ్రయ అభివృద్ధి పనులను ఇద్దరు రైతులు అడ్డుకున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని బైరెడ్డిపాలెం గ్రామంలో భూసేకరణ ప్రక్రియ ఉద్రిక్తతకు దారి తీసింది. విమానాశ్రయం అభివృద్ధి పనుల కోసం తమ భూములను తీసుకుని, ఇప్పటికీ పరిహారం చెల్లించలేదంటూ ఇద్దరు రైతులు రోడ్డు పనులను అడ్డుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది.



**స్థానికులు, రైతుల వివరాల ప్రకారం**

గతంలో భూసేకరణ సమయంలో నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం అందజేసింది. దీనికి గ్రామానికి చెందిన రైతులు బైరెడ్డి అప్పలనర్సయ్య, తోటమ్మలు అంగీకరించలేదు. దీంతో భూములను ఎయిర్‌పోర్టు సంస్థకు అప్పగించి, పరిహారాన్ని కోర్టుకు అటాచ్ చేశారు. శుక్రవారం ఇక్కడ పనులు చేసేందుకు ఎయిర్‌పోర్టు సిబ్బంది రావడంతో ఈ ఇద్దరు రైతులు అడ్డుకున్నారు.

**జేసీబీ తొట్టెలో కూర్చొని రైతుల నిరసన**

తాజాగా ఎయిర్‌పోర్టు సిబ్బంది రోడ్డు నిర్మాణ పనుల కోసం భారీ యంత్రాలతో క్షేత్రస్థాయికి చేరుకోగా, ఈ ఇద్దరు రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పనులను ఆపడానికి జేసీబీ (పొక్లెయిన్) తొట్టెలో కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపారు. సిబ్బంది వారిని అంతే పైకి లేపి పక్కన పెట్టడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**వెనుదిరిగిన రైతులు - సజావుగా పనులు**

అనంతరం బాధిత రైతులు విజయనగరంలో రెవెన్యూ డివిజనల్ అధికారిసుధాకర్‌ను కలిసి, క్షేత్రస్థాయిలో పోలీసుల, అధికారుల తీరుపై ఫిర్యాదు చేశారు. రైతుల సమస్యను విన్న ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. కోర్టులో ఉన్న అవార్డు నగదు వీలైనంత త్వరగా రైతులకు వచ్చేలా చూస్తానని, ఇళ్ల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు అక్కడి నుంచి వెనుదిరిగారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో భోగాపురం విమానాశ్రయ అప్రోచ్ రోడ్డు పనులు సజావుగా కొనసాగుతున్నాయి.

# దేశంలో పెరిగిన నిరుద్యోగిత రేటు

ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు మార్చిలో 4.3 శాతం ఉండగా, ఏప్రిల్?లో 4.6 శాతానికి పెరిగింది. ఇక పట్టణ ప్రాంతాల్లో మాత్రం నిరుద్యోగిత 6.8 శాతం నుంచి 6.6 శాతానికి తగ్గింది. ఇది ఏప్రిల్? తర్వాత నమోదైన అత్యల్ప స్థాయి అని గణాంకాలు తెలిపాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 6.6 శాతం నమోదైంది.

**పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు- జాతీయ స్థాయిలో సవాళ్లు**

పట్టణ ప్రాంతాల్లో ఈ మెరుగుదల ముఖ్యంగా మహిళల్లో స్పష్టంగా కనిపించింది. పట్టణ మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలో 9.0 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 8.5 శాతానికి తగ్గింది. ఇది ఏడాది కనిష్ఠ స్థాయిని సూచిస్తుంది. పట్టణ పురుషుల నిరుద్యోగిత కూడా 6.1 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా చూస్తే మహిళల ఉద్యోగ పరిస్థితి ఇంకా సవాళ్లతోనే ఉందని నివేదిక తెలిపింది. మహిళల మొత్తం నిరుద్యోగిత రేటు మార్చిలో 5.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 5.4 శాతానికి పెరిగింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 5.0 శాతంగా నమోదైంది. ఇక పురుషుల నిరుద్యోగిత కూడా మార్చిలో 5.0 శాతం నుంచి ఏప్రిల్‌లో 5.1 శాతానికి పెరిగింది. అయితే 2025 ఏప్రిల్‌లో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే స్వల్పంగా తక్కువగానే ఉంది.